# అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**రేపల్లె రూరల్:** ఐసీడీఎస్ రేపల్లె సెక్టారు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ మాణిక్యం తెలిపారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. రేపల్లె పట్టణంలోని 12వ వార్డు వడ్డెర కాలనీ (ఓసీ), 13వ వార్డు ఉప్పూడి రోడ్డు-1 (ఎస్టీ), 23, 26 వార్డుల్లోని ఓల్డ్ బరియల్ గ్రౌండ్ (బీసీ-డీ), 22వ వార్డులో లంబాడి కాలనీ (ఎస్టీ), రేపల్లె మండలం నల్లూరిపాలెం-1 (ఓసీ ఓహెచ్), నల్లూరు నార్త్ (బీసీ-డీ), నగరం మండలం అద్దంకివారి పాలెం (బీసీ-సీ), పెద్దవరం బీసీ ఏరియా (బీసీ-డీ), తాడివాకవారి పాలెం (ఓసీ ఓహెచ్), సిరిపూడి పరిసవారి పాలెం (ఓసీ), శివంగులపాలెం (ఓసీ), కొలగానివారి పాలెం (బీసీ-డీ) తదితర గ్రామాల్లో ఆయా సామాజిక వర్గాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తకు 10వ తరగతి, ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని చెప్పారు. వివాహిత, గ్రామ పరిధిలో నివాసం ఉండాలని ఉండాలన్నారు. 2023 జనవరి 1వ తేదీ నాటికి 21 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే వారు తమ దరఖాస్తుతో పాటు విద్యార్హత ధృవీకరణ పత్రాల నకళ్లతో ఈ నెల 15లోపు కార్యాలయంలో అందించాలన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.